APEPDCL
Eastern Power
Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ

Corporate Communication Wing
Seethammadhara,Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com

పత్రికాప్రచురణార్థం

# తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ పనితీరు భేష్

## ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి కమిటీ ప్రశంస

ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ (ఏపీఈపీడీసీఎల్) పనితీరు భేషుగ్గా ఉందని ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి కమిటీ ప్రశంసించింది. సంస్థ పనితీరు సమీక్షించడానికి జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశమందిరంలో మంగళవారం సమావేశమైన కమిటీ పలు అంశాలపై పరిశీలించింది. కమిటీ ఛైర్మన్ బి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు రెడ్డివారి రెడ్డప్ప రెడ్డి, గొర్లె హరిబాబునాయుడు,కె.వి.వి.సత్యన్నారాయణ రాజు,చేరుపల్లి సీతా రాములు,కె.జార్జి విక్టర్‌లు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు సంస్థ చేపడుతున్న పథకాలు, సాధించిన ప్రగతిపై సమీక్షించారు అనంతరం అధికారులను అభినందించారు. విద్యుత్ రంగ సంస్కరణల అనంతరం ఏర్పడిన ఏపీఈపీడీసీఎల్ నష్టాలను తగ్గించుకుంటు లాభాల భాటలో పయనించడం ప్రశంసనీయమని అన్నారు. ఈ సందర్భంగా సంస్థ సీఎండీ అహ్మద్ నదీమ్ మాట్లాడుతూ ఏపీఈపీడీసీఎల్ విద్యుత్ పంపిణి ప్రసార నష్టాలు దేశంలోనే తక్కువకలిగిన సంస్థగా గుర్తింపు పొందిందని వివరించారు. సంస్థ ప్రారంభించినప్పుడు 2000-01 సంవత్సరంలో 17.97 శాతం ఉన్న లైను నష్టాలు 2009-10 ఆర్థిక సంవత్సరానికి 8.42 శాతానికి తగ్గించుకోవడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం లైను నష్టాలను 7.47 శాతానికి తగ్గించుకోవడం జరిగిందన్నారు. విద్యుత్ పంపిణి రంగాన్ని ప్రభావితంచేస్తున్నా డిటిఆర్‌ల ఫెయిల్యూర్ (డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ల) తక్కువ శాతం కలిగిన సంస్థగా రికార్డు సృష్టిస్తోందని ఆయన కమిటికీ వివరించారు. సంస్థ ప్రారంభించినప్పుడు 17.79 శాతం ఉన్న డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు 2009-10 ఆర్థిక సంవత్సరానికి 3.09 శాతంకు తగ్గించుకున్నామని ప్రస్తుతం జూలై నెల ఆఖరునాటికి 1.23 శాతంగా నమోదుజరిగిందని ఆయన తెలిపారు. సంస్థ సాధించిన ఆర్థిక ప్రగతి, సంస్థలో చేపడుతున్న నియామకాలు రైతులకు ఇస్తున్న ఉచిత విద్యుత్ సౌకర్యాలపై సమీక్షించారు. సంస్థ పరిధిలోని ఐదు జిల్లాల్లో లక్షా 90 వేల మంది రైతులకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ హెచ్.వై.దొర తెలిపారు. కొత్తగా 20 వేల మంది రైతులు విద్యుత్ కనెక్షన్‌ల కోసం దరఖాస్తుచేసుకున్నారని అందులో 12 వేల మంది రైతులు లైనులు వేయడానికి అవసరమైన అభివృద్ధిచార్జీలు చెల్లించడానికి ముందుకు వచ్చారని వారందరికి త్వరలో విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.సంస్థ డైరెక్టర్లు వి.సూర్యనారాయణ, వై.నారాయణ,పి.హరిప్రసాద్, సీజీఎంలు బి.రమేష్ ప్రసాద్, పి.సింహాద్రి, పి.ఎస్.కుమార్‌లు పాల్గొని సంస్థచేపడుతున్న పలు పథకాలుగురించి కమిటికి వివరించారు. సంస్థలో జరుగుతున్న ప్రగతిని పరిశీలించిన కమిటీ ఛైర్మన్ సభ్యులు దేశంలోని ప్రపంచంలోని వివిధ సంస్థలు చేపడుతున్న కొత్త ప్రగతి పనులను పరిశీలించి అమలుచేయాలని సూచించారు.క్షేత్రస్థాయి సిబ్బంది(జూనియర్ లైన్ మెన్‌లను) నియమకాలకు చర్యతీసుకుంటే సంస్థ మరింత ప్రగతి సాధిస్తుందని సూచించారు. సంస్థ ఇతర సంస్థలకు ఒక మార్గనిర్ధేశంగా పనిచేయాలని కోరారు.

Dy.General Manager-Corporate Communication,
APEPDCL,Corporate Office,Visakhapatnam.

To
All the Bureau Chiefs/ Editors/Staff Reporters,
Print and Electronic Media,
Visakhapatnam.

PNo: CCW/APEPDCL/Issued on Date:07-09-10